


# దారి తప్పిన వెన్నెల

ముద్దా విజయలక్ష్మి

**గిర్రున తిరిగే కాలచక్రంలో ఆరోజు వంతు పని పూర్తి చేసుకొచ్చి యింట్లో కుర్చీలో కూలబడ్డాడు జగన్. తల్లి శాంతమ్మ గ్లాసుతో మంచి నీళ్లందిస్తూ 'అబ్బాయి బియ్యం నిండుకున్నాయి' అంది, విసుగ్గా మొహం పెట్టి, టీ యిస్తే తాగి షావుకారు దగ్గరకెళ్లి 10 కేజీలు తెస్తాను అన్నాడు.**

జగన్‌బాబు యింటి కాడే ఉన్నావా. 'ముంబాయి నుండి అమ్ములు ఉత్తరం రాసినట్టుంది కాసింత సదివి పెడుదురు బాబు' అంటూ తన చేతుల్లో ఉత్తరాన్ని జగన్‌కిచ్చి ఎదురుగ చతికిల బడ్డాడు రాజన్న. అతని వెనకాలే భార్య రాజమ్మ కూడా పరుగున వచ్చి 'మా బుల్లి- అమ్మోరి జాతరికి వస్తాందో లేదో చూడండి బాబు' అంది. జగన్ కవరు చింపుతూ, మీరు కూడా రాత్రి బడిలో చదువుకొంటే శ్యామల రాసిన ఉత్తరం స్వయంగా చదువుకుందురు గదా? అన్నాడు. అక్షరజ్యోతి ఉద్యమాల్లో తనవంతు బాధ్యత గుర్తు చేస్తూని, ఆ! యిక మా కెందుకు బాబు సదువులు. మా స్యామల డబ్బు పంపిత్తా వుండే, 'ఆ బుడ్డోళ్ల నిద్దర్ని యిస్కూళ్లో సదివిత్తన్నాం. మా బతుకులు యిలా తెల్లారి పోనియండయ్యా' అన్నాడు రాజన్న, రాజమ్మ ముక్త కంఠంతో.

''ఎంతకాలం శ్యామల మీకు సంపాదించి పోషిస్తుందర్రా'' అని వాళ్లని గద్దించింది శాంతమ్మ జగన్‌కు టీ గ్లాసు అందిస్తూ.



## జీవితం అంటే ఇదే!

**మనకు బొడ్డు సుందరీమణులకు ఏ మాత్రం కొదవలేదనే చెప్పాలి. ఈ కోవలోకి చేరిన హీరోయిన్ మీనా. రకరకాల సంగతులు చెప్పే మీనా ఇపుడు జీవితం అంటే ఏంటో వివరిస్తోంది– 'జీవితం అన్నాక కష్టమ్స్, సుఖమ్స్ రెండూ ఉంటాయి. వాటిని సమానంగా స్వీకరించే అలవాటు ఈ జీవితం నేర్పింది నాకు' – అందుకనే మొన్నటిదాకా ఏం చూపించనన్న ఈ పాప నేనూ చూపించేందుకు రెడీ అంటోంది.**

ఏం మాట్లాడాలో తెలియక ఇద్దరు ఒకరి మొకంలో ఒకరు చూసుకున్నారు.

శ్యామల మీకు మూడువేలు పంపించింది కదా, దాంతో అమ్మవారి జాతరకి కావలసినవన్నీ కొని మీ అందర్నీ బట్టలు కుట్టించుకోమని వ్రాసింది. తను వచ్చే వారంలో వస్తుందిట' అని ఉత్తరంలో ముఖ్యాంశాలు చదివేడు జగన్.

వత్తుందా నా తల్లి వత్తుందా... మళ్లీ మూడేళ్ల నాటికి మమ్మల్ని సూట్టానికి నా తల్లి వత్తుంది అంటూ అందరికి ఆ వార్త చెప్పడానికి పరుగు తీసింది రాజమ్మ.

బాబు నాకు తెలవకడుగుతాను అంతలేసి పెద్ద ఉజ్జోగాలు అటుకేసే గాని మనకేసి వుండవేటి అమాయకంగా అడిగేడు రాజన్న.

అది ఎందులో చేస్తోందో తెలియదు గదా, అయినా ఉద్యోగానికి దూరాభారం ఏంటి రాజన్నా'' అన్నాడు జగన్.

జగన్‌ది రాజన్నది ఒకే కులం. జగన్ తాతల నుండి ఆస్తి పరులవడం చేత గ్రామ పెద్దలుగా మెలిగేవారు. అందర్లో మంచి గౌరవం ఉండేది. ఆస్తిపాస్తులు హరించుకుపోయినా, ఆ గౌరవం మాత్రం మిగిలింది ఆ కుటుంబంపై.

రాత్రయింది, జగన్ భోజనం చేసి పడుకున్నాడు. ఊరంతా కారు చీకటి కీచురాళ్ల అలికిడీ, అక్కడక్కడా మిణుగురులు ఎగురుతున్నాయ్. అలసిన దేహానికి మేను వాల్చగానే నిద్దరొచ్చేది కాని ఆ రోజు జగన్‌కు నిద్ర పట్టడం లేదు. గత స్మృతుల లోకి పరుగు తీసింది అతడి మనస్సు.

ooo

జగన్ డిగ్రీ చదువుతున్న రోజులవి. ఆ రోజు ఇంటర్మీడియట్ రిజల్ట్స్ వచ్చాయి. శాంతమ్మత్తా, శాంతమ్మత్తా అని పిలుస్తూ చెంగు చెంగున గంతులేస్తూ శ్యామల వచ్చింది. ''అమ్మ లేదు ఏమిటి విశేషం నాకు చెప్పకూడదా!'' అన్నాడు జగన్ నవ్వుతూ. 'నేను పాసయ్యాను బావా' ఒగుర్పు ఆనందం మిళితమైన గొంతుతో అంది.'

'కంగ్రాచ్యులేషన్స్, తర్వాత ఏం చేద్దామనుకుంటున్నావ్' అన్నాడు.

ఏదో చెప్పాలనుకున్న శ్యామల, శాంతమ్మ రావడంతో మౌనంగా ఉండిపోయింది. కొంతసేపు శాంతమ్మతో మాట్లాడి వెళ్లిపోతూ 'బావా నీతో మాట్లాడాలి. అమ్మవారి గుడి దగ్గరకు సాయంత్రం రా' అని చెవిలో చెప్పి పారిపోయింది.

అమ్మవారి గుడి వద్ద చెట్టు క్రిందకి చేరేరు ఇద్దరు. కొండల్లోకి జారుకున్న దినకరుని కిరణాలు కోనేటి అలలపై తళ తళ లాడుతుంటే అందులో చేపల మిల మిలలు చూస్తూ కూర్చున్నారు.

'ఏంటి మాట్లాడలన్నావ్' అన్నాడు జగన్.

'బావా- ఇకపై చదువు చదివించడం మా వాళ్లకే కష్టం. వాళ్లకే ఇష్టం కూడా లేదు. కామేశం మావకిచ్చి పెళ్లి చేసేస్తాం అంటున్నారు' అంది.

'అయితే నీ ఉద్దేశ్యం' అన్నాడు.

'చావనైనా చస్తాను' కాని ఆ తాగుబోతుని మాత్రం చేసుకోను అంది.

'పోని కొంతకాలం నీ పెళ్లి వాయిదా వేయమని చెప్పు' అని సలహా ఇచ్చేడు.

'అది జరిగే పని కాదు, కామేశం మామ ఊరుకోడు' అని సమాధానం యిచ్చింది.

నిర్మలమైన ఆకాశంలో ఎగిరే పక్షుల గుంపును చూస్తూ ''బెంగుళూరులో మా బాబాయి ఉన్నాడు అక్కడకెళ్లి కొంతకాలం ఉండు ఎవ్వరికి తెలియకుండనే చూస్తాలే'' అని హామి యిచ్చేడు.

నువ్వేమి చెయ్యమన్నా చేస్తాను. ఉత్తరం రాసియ్యి ప్రేమ నిండిన భావనతో అంది.

ఆ మరునాడు శ్యామలకి కొంత డబ్బిచ్చి ఎవ్వరికి తెలియకుండా బెంగుళూరు రైలు ఎక్కించేడు.

నిశిరాత్రిని కసిగా పొడిచి రక్తసిక్త హస్తాలతో ఎర్రని సూర్యుడు తూర్పు కొండల చాటు నుండి వచ్చేడు. శ్యామల పారిపోయిందన్న వార్త దావానంలా ఊరంతా వ్యాపించింది. అలా రెండు నెలలు కాలగతిలో కల్సిపోయాయి. శ్యామల ఎక్కడికి వెళ్లిందో ఒక్క జగన్‌కు తప్ప మరెవ్వరికి తెలియదు.

ఒకరోజు రాజన్న ఉత్తరం పట్టుకొని పరుగున వచ్చేడు. 'జగన్ బాబు ఎక్కడి నుండో ఈ ఉత్తరం వచ్చిందయ్యా, కాసింత బేగ సదివి పెట్టు' ఆత్రుతగా అడిగేడు.

కవరు మీద ఫ్రమ్ 'అలేఖ్య' బొంబాయ్ అని ఉంది. చింపి చదువుతున్నాడు. నాన్న, అమ్మలకు శ్యామల నమస్కరించి వ్రాయునది నేను చెప్పకుండా వచ్చినందుకు మన్నించండి. నేను యిక్కడ ఉద్యోగం చేస్తున్నాను. మీరు మాత్రం ఎంతకాలం కష్టపడతారు. నేను నెల నెలా డబ్బు పంపిస్తాను హాయిగా ఉండండి. కాని నాకోసం ఎదురు చూడవద్దు. ఏ క్షణాన ఎక్కడ ఉంటానో నాకే తెలియదు. వీలు చూసుకొని నేనే వస్తాను. జగన్ బావను అడిగినట్లు చెప్పవలెను.

ఇట్లు

మీ శ్యామల.

ఉత్తరం చదివి అచేతనంగా కూలబడ్డాడు జగన్.

నా తల్లి స్యామల ఉత్తరం ఏసింది. బొంబాయి పట్నంలో ఉందంట అని సంతోషంగా అరుచుకొంటూ రాజన్న వెళ్లిపోయేడు.

బెంగుళూరు వెళ్లవలసిన శ్యామల బొంబాయి ఎలా వెళ్లిందో జగన్‌కు అర్థం కాలేదు. కాని ఆ విషయం బయట పెట్టి అలజడి చేయడం అనవసరమని ఊరుకొన్నాడు.

అప్పటి నుండి 'అలేఖ్య' పేరుతో రాజన్నకు నెల నెలా డబ్బు, దానితో పాటు వీలు చూసుకు వస్తానని, ఉత్తరం మాత్రం క్రమం తప్పక వస్తున్నాయి.

ఆశల వెచ్చని పాన్పు మీద స్వప్నాల సుమాలు జల్లుకొని, ఆమని రాకకై కోయిల వలె ఆమె రాకకై ఎదురు చూస్తున్నాడు జగన్.

కల చెదిరింది. చెట్లపై పిట్టల కిలకిలలతో ఊరు మేల్కొంది. ఆరోజు అరుణోదయం చాలా అందంగా తోచిందతనికి. శ్యామల ఎప్పుడు వస్తుందా అనే ఆలోచనతో దినకృత్యాలు యాంత్రికంగా చేసేస్తున్నాడు.

ఆరోజు రానే వచ్చింది. శ్యామల రిక్షాలోంచి కాలు క్రింద పెట్టేసరికి అందరూ చుట్టూ చేరేరు. కలవారి బిడ్డలా ఉందని కొంతరంటే సినిమా హీరోయిన్‌లా ఉందని మరికొందరన్నారు. ఆ మాటలు వింటున్న రాజమ్మ గబగబా వచ్చి దిష్టి తీసి ఇంట్లోకి తీసుకు వెళ్లిపోయింది.

శాంతమ్మత్తను చూసి వస్తానని జగన్ ఇంటికి వచ్చింది. శ్యామల ఆమె వెనుక రాజన్న, రాజమ్మ కూడా వచ్చేరు. కొంతసేపు మాట్లాడిన తర్వాత

'బావ లేడా' అని మధురంగా అడిగింది. ఆమెలో ఎంత మార్పు, పూర్వం అమాయకత్వం లేదు. అంతకు మించిన అందం తొంగి చూస్తోంది అనుకున్నారు. అప్పుడే బయట నుండి వస్తున్న జగన్ ఆమె ప్రతి కదలిక లోను నాగరికత కనిపిస్తోంది. పరిసరాలు వ్యక్తిని బాగా మార్చేస్తాయి అనుకుంటూ ఆమె ఎదురుగా కూర్చున్నాడు, మనస్సులతో పలకరించుకున్నారు.

'ఏవమ్మా ఇప్పటికైనా పెళ్లి చేసుకొని మాకు పప్పన్నం పెడతావా?' అంది శాంతమ్మ.

'సిన్నపిల్ల అప్పుడే పెళ్లేటి అమ్మగారు' అన్నారు రాజన్న, రాజమ్మలు.

ఆ మాటలకు శ్యామల చిన్నగా నవ్వి జగన్ కళ్లలోకి చూసింది. సాయంత్రం అమ్మవారి గుడి దగ్గరకు రమ్మని సైగ చేసేడు. అలాగేనని మౌనంగానే సమాధాన మిచ్చింది.

అమ్మగారి గుడి దగ్గర చెట్టుక్రింద కూర్చున్నారు. పరిసరాలను వింతగా చూస్తూ 'నీకు ఉద్యోగం వచ్చిందట కదా' అంది.

'ఆ ఏం ఉద్యోగం లే' అన్నాడు.

కొంతసేపు మౌనం పీట వేసుకుంది వారిమధ్య.

'నీ పెళ్లి విషయం ఏం చేస్తావ్?' అన్నాడు జగన్.

నా పెళ్లికి తొందర చేసిన అమ్మ నాన్నలే, చిన్నపిల్ల అప్పుడే పెళ్లేమిటి? అంటున్నారు. ఉద్యోగం రాగానే నా వయస్సు తగ్గింది బావ' అంటూ వైరాగ్యంతో చిన్న నవ్వు నవ్వి-


''నేను కూడా చిన్న ఉద్యోగం చూసుకొని వచ్చేస్తాను అక్కడే హాయిగా బ్రతుకుదాం'' అని తన మనస్సులో కోరిక సూటిగా చెప్పేడు.

ఆ అదృష్టం... ''నా ఉద్యోగానికి పెళ్లి సరిపడదు'' అని మాట దాటవేస్తూ, ''ఏమైనా మాట్లాడు బావా? అక్కడ నీలా ఆప్యాయంగా పలకరించే వాళ్లే కరవయ్యేరు'' అంది. ఆమె ప్రవర్తన వింతగా తోచింది. ఏవేవో కబుర్లు చెప్పుకొని పక్షులు గూటికి చేరే వేళకి యింటికి చేరేరు.

అమ్మవారి జాతర సందడిగా జరిగింది. శ్యామల తిరిగి బొంబాయి వెళ్లిపోయే రోజు వచ్చింది. అందరిలోను విచారం తొంగి చూసింది. ముఖ్యంగా జగన్‌లో... కాని అవేమి పట్టనట్లు హుషారుగా అందర్ని పలకరించి వెళ్లిపోయింది.

యాంత్రిక జీవితాలలో కాలం సాఫీగా కదిలిపోతోంది. ఒకరోజు ఫ్రమ్ 'అలేఖ్య' బొంబాయి అని జగన్‌కు ఒక కవరు వచ్చింది. ఆతృతతో చింపి చదివేడు.

'బావా, నిన్ను బాధ పెట్టినందుకు నన్ను మన్నించు. నేను వచ్చినప్పుడు బెంగుళూరు




వెళ్లవలసిన నేను బొంబాయి ఏ పరిస్థితిలో చేరేనో అడుగుతావు అనుకున్నాను. నా స్థితి తెలుసుకొని ఊరట కలిగిస్తావు అని ఆశ పడ్డాను.

అమ్మ నాన్నలయినా యిక్కడ ఉండిపోయి పెళ్లి చేసుకోమని అంటారను కొన్నాను. నేను పంపే డబ్బులు వారిచే ఆ మాటలు పలికించలేదు.

నా జీవితం క్షణానికి ఒకరికి భార్యగా నిత్యవసంతంలా సాగిపోతోంది. యిక్కడవిలాసజీవితానికి అలవాటు పడ్డ నేను నీవనుకున్నట్లు బ్రతుకలేను.

కానీ, ఈ విషయం ఎవ్వరికి తెలియ నివ్వకు. నా డబ్బులతో వారైనా సుఖంగా బ్రతికితే చాలు. మీ హృదయాలలోనైనా పవిత్రంగా బ్రతకాలని ఉంది.

నీవైనా పెళ్లి చేసుకొని సుఖంగా ఉండు. నీ శుభలేఖకై ఎదురు చూస్తూ...

నీ, శ్యామల కాని అలేఖ్య.

అశ్రుధారలతో తడిసిన ఉత్తరాన్ని పదే పదే చదువుతూ 'నీవెప్పుడు నా హృదయంలోనే ఉంటా వు' అనుకుని కళ్లు మూసుకుని కుర్చీలో వాలిపో యాడు జగన్.


**రూ.2,50,000 విలువైన బహుమతులు గెలుపొందండి**

| | | |
|---|---|---|
| 5 | | |
| | 6 | |
| | | 7 |

| | | |
|---|---|---|
| 4 | 9 | 2 |
| 3 | 5 | 7 |
| 8 | 1 | 6 |

ప్రత్యేక బహుమతి:
హీరో హోండా మోటార్ సెకిళ్ళు లేదా చేతక్ స్కూటర్ లేదా కలర్ టి.వి.
కన్సోలేషన్ బహుమతులు:
పరస్పర లాభం పథకం క్రింద
కెమెరా, టూ-ఇన్-వన్ ట్రాన్సిస్టర్, శారీస్, చేతి గడియారాలు.

ఉదాహరణలో చూపినట్లుగా కాంపిటీషన్ పోస్ట్‌కార్డ్/ ఎన్వలప్/ ఇన్‌లాండ్ లెటర్ మీద 9 చదరాలు గీయండి మరియు 2 నుండి 10 వరకు గల అంకెలనుపయోగిస్తూ, అడ్డంగా, నిలువుగా మరియు ఏటవాలుగా ఎటుకూడినా మొత్తం 18 వచ్చేట్లు చూడండి. ఒక అంకె ఒకేసారి ఉపయోగించాలి. మీ ఎంట్రీలను ఆర్డినరీ మెయిల్ ద్వారా 10 రోజుల్లోగా పంపించండి. మొదట స్వీకరించిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చెయిన్ బహూకరించబడును.

**HERO ENTERPRISES (H-4)**
**VASUNDHARA, DELHI -110096**